# సర్కారు స్కూళ్లపై విశ్వాసం కల్పించాలి

- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- కాచాపూర్‌లో పాఠశాల తనిఖీ

జూలపల్లి, డిసెంబర్ 5 సర్కారు స్కూళ్లపై తల్లి దండ్రులకు విశ్వాసం కల్పించేలా ఉపాధ్యాయులు పనితీరు మెరుగు పర్చుకోవాలని కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ పేర్కొన్నారు. కాచాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దాదాపు రెండు గంటలపాటు పాఠశాలలో విద్యార్థులతో గడిపారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి బెంచీపై కూర్చున్నారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఉపాధ్యాయుల బోధన తీరును అడిగి తెలుసుకున్నారు. కిచెన్ గార్డెన్, మధ్యాహ్న భోజనం నిర్వహణ, వసతులు, తరగతి గదులు, ఉపాధ్యాయుల పనితీరు పరిశీలించారు. విద్యార్థుల కనీస సామర్థ్యాల పెంపు, ఎఫ్‌ఎల్‌ఎన్, బోధనా పద్ధతులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు తదితర అంశాలపై చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, విద్యాభివృద్ధి పరిశీలించడానికి ప్రతి నెల ఒక రోజు తప్పకుండా హాజరవుతానని స్పష్టం చేశారు. బాలికల్లో రక్తహీనత రూపుమాపడానికి కరివేపాకు, తాజా కూరగాయలు, ఆకు కూరలు అందించడానికి కిచెన్ గార్డెన్ పెంపకం చేపట్టాలని సూచించారు. కిచెన్ గార్డెన్‌కు పూర్తిస్థాయిలో నీటి వసతి కల్పించడానికి రూ. 30 వేల విలువైన చెక్కును వెంటనే అందజేశారు. సర్కారు స్కూళ్లలో సౌకర్యాలు, విద్యా ప్రమాణాలపై గ్రామ సభలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలకు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో పోటీలు ఏర్పాటు చేయాలని వివరించారు. జిల్లాలో కాచాపూర్, సుల్తానాపూర్(ఎలిగేడు మండలం), కొత్తూరు, కటికెనపల్లి (ధర్మారం మండలం), ఎఫ్‌సీఐ (రామగుండం మండలం) లోని పాఠశాలను ప్రత్యేకంగా దత్తత తీసుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, జిల్లా మానిటరింగ్ ఆఫీసర్ పీఎం షేక్, సర్పంచ్ బంటు ఎల్లయ్య, ఎంపీటీసీ మారుపాక శ్రీలత, ఉప సర్పంచ్ గండు మల్లారెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్‌రావు, హెచ్‌ఎం శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి శరత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చున్న జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

## సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి

పెద్దపల్లి, డిసెంబర్5: ఈనెలాఖరులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యాం ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎఫ్‌సీఐ కరీంనగర్ డివిజనల్ మేనేజర్, జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైస్ మిల్లర్లు, ఎఫ్‌సీఐకి సీఎంఆర్ డెలివరీ చేయడంలో ఎదురయ్యే ఇబ్బందులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న సీఎంఆర్‌ను ఈనెలాఖరు వరకు ఎఫ్‌సీఐకి డెలివరీ చేయాలని మిల్లర్లుకు సూచించారు. మిల్లర్లు ప్రస్తుత సీజన్ వానకాలం 2023–24 ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకొని వెంటనే ఓపీఎంఎస్‌లో నమోదు చేసి తద్వారా రైతులకు సత్వరమే చెల్లింపులు జరిగేలా సహకరించాలన్నారు. సమావేశంలో ఎఫ్‌సీఐ కరీంనగర్ డివిజనల్ మేనేజర్ విశాల్ గుప్తా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ రెడ్డి , జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న న్యాయవాదులు

## న్యాయవాదుల సంబురాలు

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 5: రామగుండం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడంతో ఆ పార్టీ లీగల్ సెల్ మహిళా విభాగం కన్వీనర్ గాదె శ్రీలత పటేల్ ఆధ్వర్యంలో గోదావరిఖని కోర్టు ప్రాంగణంలో సోమవాం సంబురాలు నిర్వహించారు. లీగల్ సెల్ ప్రధానకార్యదర్శి ఈదుల జానకి, సీనియర్, జూనియర్ న్యాయవాదులు చందాల శైలజ, ప్రసన్న జ్యోతి, శ్రీలత, భారతి, దేవి చౌహాన్, పల్లవి, ప్రవళిక, రమ్యకృష్ణ, అంజలి, సుజాతలు ఉన్నారు.




ర్యాలీలో కళాశాల ప్రిన్సిపాల్, వైద్య విద్యార్థులు

## ఎయిడ్స్‌పై విద్యార్థుల అవగాహన ర్యాలీ

ఫర్టిలైజర్‌సిటీ, డిసెంబర్ 5: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విద్యార్థులు పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. మెడికల్ కళాశాలను నుంచి ప్రభుత్వ ఏరియా దవాఖాన వరకు కొనసాగిన ఈ ర్యాలీలో 150మంది వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వైద్య కళా శాలలో కౌంటిన్యూంగ్ ప్రొఫెషనల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(సీపీడీ) కార్యక్రమాన్ని నిర్వహించారు. వృత్తి నైపుణ్యత, ఎయిడ్స్ ప్రారంభ దశ హెచ్‌ఐవీపై అవగాహన, నివారణ చర్యలను పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబింద్ సింగ్, సూపరింటెండెంట్ డాక్టర్ దయాళ్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్‌కుమార్, డీసీహెచ్ఎస్, డీఐఓ కృపాబాయి, నోడల్ అధికారులు, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్లు, ఏఆర్‌టీ సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## నేడు గోదావరి హారతి

గోదావరిఖని, డిసెంబర్ 5: గోదావరి వద్ద సమ్మక్క– సారలమ్మ గద్దెల సమీపంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు గోదావరి హారతి నిర్వహిస్తున్నట్లు గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో–కన్వీనర్ క్యాతం వెంకటరమణ తెలిపా రు. ఈమేరకు గోదావరిఖనిలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఏటా కార్తీక మాసంలో గోదావరి హారతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఒజ్జాల వెంకటేశ్వర శర్మ, పల్లెర్ల చంద్రమౌళి, గందె శ్రీ వీరేశం, గజెల్లి వెంకటేశ్వర్లు, భవాని, స్రవంతి పాల్గొన్నారు.

## క్వింటాలు పత్తి ధర రూ. 6625

పెద్దపల్లి, డిసెంబర్5: పెద్దపల్లి ఏఎంసీలో క్వింటాలు పత్తికి గరిష్ఠ ధర రూ. 6625 పలికింది. మంగళవారం 160 మంది రైతులు 591 సంచుల్లో తీసుకవచ్చిన 650 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేయగా, క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ. 5911, గరిష్ఠ ధర రూ. 6625, మోడల్ ధర రూ. 6511 లభించిందని ఏఎంసీ చైర్మన్ జడల సురేందర్ తెలిపారు.



విద్యార్థినులను అభినందిస్తున్న చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

## పోస్టర్ మేకింగ్, డిబేట్‌లో 'గాయత్రి' ప్రతిభ

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 5 : వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన, నియంత్రణపై డిబేట్ పోస్టర్ మేకింగ్ పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోస్టర్ మేకింగ్‌లో పెద్దపల్లి గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థినులు కూన పల్లవి ప్రథమ బహుమతి, జక్కుల హర్షిత ద్వితీయ బహుమతి సాధించారు. డిబేట్ గ్రూప్ డిస్కషన్‌లో బొడ్డుపల్లి శాలిని ప్రథమ బహుమతి, మేకల అక్షయ ద్వితీయ బహుమతి సాధించారు. మంగళవారం వీరిని విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె. రవీందర్, అధ్యాపకులు అభినందించారు.

# పెద్దపల్లిలో తేలికపాటి వర్షం



పెద్దపల్లి: పెద్దపల్లి మార్కెట్ యార్డులో వడ్లపై టార్పాలిన్ కవర్ కప్పుతున్న రైతు

పెద్దపల్లి, డిసెంబర్5: మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో పెద్దపల్లిలో మంగళవారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమైంది. తేలికపాటి వర్షం, ఈదురు గాలులలో జనం ఇంటి నుంచి బయటకు రావటానికి జంకుతున్నారు. చిరు జల్లులు పడుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం కష్టప డి పండించిన పంట చేతికచ్చి అమ్ముకునే సమయంలో అకాల వర్షానికి ధాన్యం తడిస్తే గిట్టుబాటు రాదని ఆవేదన చెందుతున్నారు. వరి కల్లాల్లో ఆరబోసిన ధాన్యం తడువకుండా ఉండేందుకు అష్టకష్టాలు పడుతూ ధాన్యాన్ని రాశి పోసి, టార్పాలిన్ కవర్లు కప్పారు.

**కమ్ముకున్న కారు మబ్బులు**

మంథని, డిసెంబర్ 5: కమ్ముకున్న కారు మబ్బులతో అన్నదాతల్లో టెన్షన్ మొదలైంది. మిగ్‌జాం తుఫాను ప్రభావంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మంథని డివిజన్‌లోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఇప్పటికే వరి పొలాలు కోతలు వేగంగా జరుగుతుండడం తో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని పోసిన రైతులు వర్షం ఎఫెక్ట్‌పై ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఉన్న ధాన్యం కుప్పలను వర్షానికి తడవకుండా ఉంచేందుకు టార్పాలిన్లు కప్పుతూ ముందస్తు చర్యలు చేపడుతున్నారు. పత్తి పంట సైతం చేతికి వస్తున్న నేపథ్యంలో వర్షానికి పత్తి నల్ల బడి పోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మిర్చి పంట రైతులు సైతం తుపాన్ ఎఫెక్ట్‌కు ఆందోళలన చెందుతున్నారు. ఈ సమయంలో వర్షాలు కురవడంతో మిర్చి పంటకు నష్టం వాటిల్లనుంది. కాయ నల్ల బడి పోయి పూత రాలి పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్ట పోయే ప్రమాదముందని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మబ్బులు కమ్ముకొని చల్లటి ఈదురు గాలులు వీస్తుండటంతో చలి తీవ్రత పెరగడంతో చిన్న పిల్లలు, వృద్ధులు ఇంటికే పరిమితమయ్యారు. చలిని తట్టుకునేందుకు ఉదయం నుంచి రాత్రి స్వెటర్లను వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.

**IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE AT MANTHANI**

**O.S. No. 74 of 2022**

Between:
**Guthula Lachaiah** ...Plaintiff
Vs
**Pilli Laxminarayana** ...Defendants

To,
**Pilli Laxminarayana,** S/o Appanna, 58 yrs, Occ: Agriculture, R/o Sriramnagar of Manthani Mandal, Dist: Peddapalli ...Defendant

**NOTICE**

Whereas the above named Plaintiffs have filed a suit for a suit for Specific performance of agreement against you. The said case is posted on 15.12.2023 for your appearance at 10.30 A.M before the said court.

Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

" By Order of the Court "
Sd/- **KVLN Hari Babu & B. ANJANEYULU,** Advocates
Manthani. Cell: 9014222255

**IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT MANTHANI**

**A.S. No. 07 of 2018**

Between:
**Gudi Kondal Reddy** Appellent
Vs
**Peyyala Kumar & Others** Respondents

To,
**Kukkala Rambabu,** S/o Rajaiah, R/o Mutharam (M) village & Mandal, Dist: Peddapalli ...Respondent No. 3

**NOTICE**

Whereas the above named Appellant /Plaintiff have filed the above appeal suit against the judgment and decree passed by Hon'ble JCJ, Manthani in O.S. No. 78 of 2008. The said case is posted on 14.12.2023 for your appearance at 10.30 A.M before the said court.

Therefore you are hereby directed to appear before the said court along with documents to claim your defense if any. Otherwise the matter will be decided exparte against you.

" By Order of the Court "
Sd/- **KVLN Hari Babu & B. ANJANEYULU,** Advocates
Manthani. Cell: 9014222255